




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**మెదక్ సంగారెడ్డి సిద్దిపేట**

బుధవారం 4 జూన్ 2025


# రేషన్ కోసం రోడ్డెక్కిన ప్రజలు

**- ఒకేసారి మూడు నెలల బియ్యం - ఎండలో గంటల పాటు వేచిచూసే పరిస్థితి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో రేషన్ కోసం ప్రజలు తీవ్రంగా తిప్పలు పడుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ సరుకులను పంపిణీ చేయడంతో, రేషన్ దుకాణాల వద్ద జనసంద్రము నెలకొంది. ముఖ్యంగా ఐబీ ప్రాంతంలో గల రేషన్ షాపుల వద్ద ఉ దయం నుంచే ప్రజలు బారులు తీరారు. అయితే, సమస్యలు అక్కడితో ముగియలేదు. రేషన్ షాపుల్లో సర్వర్ స్తంభించిపోవడంతో ఒక్కో కార్డు ప్రక్రియకు కనీసం 20 నిమిషాల నుంచి అరగంట సమయం పడుతోంది. దీని వలన ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చిన వారు ఎండలో తట్టుకోలేక అలసిపోతున్నారు. "మూడు నెలల సరుకులు ఒకేసారి ఇచ్చే నిర్ణయం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పైగా సర్వర్ పనిచేయకపోవడంతో వేచి ఉండటం ," అని స్థానికులు వాపోతున్నారు. అధికారులు ముందుగానే తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని, ప్రజలపై వచ్చిన భారం తక్షణమే తీరాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవస్థను పటిష్టం చేయకపోతే, ఈ పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందలి

**: వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**




మిగతా 5లో

# భూ భారతి అవగాహన సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి




మిగతా 4లో

## రంగధాంపల్లి చౌరస్తాలో చెక్పోస్ట్‌ను తనిఖీ

**: పోలీస్ కమిషనర్ అనురాధ**

- సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలి
- రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలి
- ఆకస్మిక తనిఖీ లు నిర్వహించబడతాయి



మిగతా 5లో

## విద్యార్థిని అభినందించిన కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నిన్న విడుదలైన ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో సంగారెడ్డి పట్టణానికి చెందిన విశ్విత ఆల్ ఇండియాలో 1841వ ర్యాంక్ సాధించింది. ఆల్ ఇండియాలో మంచి ర్యాంక్ రావడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తన కార్యాలయంలో విద్యార్థిని అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలబడాలని అన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- జిన్నారంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం**



జిన్నారం మేజర్ న్యూస్: నిరుపేద ప్రజలకు సొంతింటి కలను సహకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు వ థ కా న్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడల్ హౌస్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతం అవుతుందని అన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500మంజూరు కావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. నూతన టెక్నాలజీతో అత్యంత తక్కువ ఖర్చుతో.. అన్ని సదుపాయాలతో ఇంటిని నిర్మించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీవో అరుణ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

మర్కుక్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు 53వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 53 కేజీల కేక్ కట్ చేసి, నాయకులు మధ్య పంచుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన 24మంది బాలికలకు మూడు వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. వేడులకు గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



హరీష్ రావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించిన స్థానిక పోలీసులు






మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో వారు పనిచేస్తున్న ప్రదేశానికి మంగళవారం రోజున పోలీసులు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతలపై సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మిరుదొడ్డి హెడ్ కానిస్టేబుల్ ప్రమోద్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు జరిగిన మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలన్నారు.
మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మరాదన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.
గంజాయి, డ్రగ్స్ ,ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,
సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదన్నారు. సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దన్నారు.
రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమములో ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, ఉపాధి హామీ పథకం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహానేత మాజీ మంత్రి హరీష్ రావు 53వ జన్మదిన వేడుకలు







గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి . గజ్వేల్ నియోజకవర్గం బాధ్యులు ఒంటె ప్రతాప్ రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా నల్లవాగు కేసరి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హరీష్ రావు నిండు ఆయుష్ ఆరోగ్యాలతో పాటు మరింత ప్రజాసేవలో ముందుకు వెళ్లేలా ఆశీర్వదించాలని ప్రార్థించారు అనంతరం అక్కడ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు తధానంతరంగజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రెండ్స్ ఫర్ యు అధ్యక్షులు సంతోష్ అద్వర్యం లో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఆ తర్వాత స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తాలో గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటలు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ గారి ఆధ్వర్యంలో తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగిన మనసున్న మానవతావాది హరీష్ రావు నిండు నూరేళ్లు చల్లగా ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు తెలంగాణ ఉద్యమ సందర్భంలో పోరాట వీరునిగా పదేళ్ల పాలన నుంచి పరిపాలనా దక్షునిగా, సంక్షోభ సమయంలో ట్రబుల్ షూటర్ గా నిజాయితీకి, నిర్వేత్త రూపమని ఆయన అన్నారు కేసీఆర్ గారి మాటే శాసనంగా భావించి హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో కూడా తనదైన ముద్ర వేశారని ఆయన అన్నారు నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తూ పనినే శ్రమిస్తూ నిత్యం కృషి వరుడు అని కొనియాడారు .కరుణాకర్షకాలంలోనైనా ఆపద ఉంటే చాలు తక్షణమే స్పందించే హరీష్ రావు స్ఫూర్తితోనే తాము కూడా ప్రజాసేవలో కొనసాగుతూ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఆ భగవంతుని ఆశీర్వాదం తెలంగాణ ప్రజల దీవెనలతో హరీష్ రావు మరింతకాలం ప్రజాసేవలో పురోగమించాలని ఆకాక్షించారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ వెంకటేశం గౌడ్, నవాజ్ మీరా నాయకులు ఉడెన్ కృష్ణారెడ్డి, మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దయానంద్ ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకులు మాజీ కౌన్సిలర్లు అత్తిలి శ్రీనివాస. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పథకాలు పొందిన పోలీస్ అధికారులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా, సేవా పథకాలు పొందిన పోలీస్ అధికారులను సిబ్బందిని మంగళ వారం రోజున పోలీస్ కమీషనర్ అనురాధ అభినందించారు. మహమ్మద్ మిస్బావుద్దిన్, హెడ్ కానిస్టేబుల్, సిసిఆర్బి సిద్దిపేట కమిషనరేట్ (ఉత్తమ సేవా పథకం) ఎల్ శ్రీను, చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ,ఏబి దుర్గ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ,వి రఘు, ఏ ఎస్ ఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిద్దిపేట
సేవా పథకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది అంకితభావంతో నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందిని అధికారులను డిపార్ట్మెంట్ ఏదో ఒక రోజు గుర్తించి రిపోర్టు, క్యాష్ రివార్డు సేవా పథకం ఉత్తమ సేవా పథకం మహోన్నత సేవా పథకాలు అందించడం జరుగుతుందన్నారు. పథకాలు పొందిన అధికారులు రెట్టింపు ఉత్సవంతో విధులు నిర్వహించాలని సూచించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ట్రబుల్ షూటర్ సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, మోహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ




రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ కార్యక్రమాన్ని డిబిఎఫ్ రాష్ట్ర జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడాది పాటు జరిగిన ఉపాధి హామీపనులకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించామని ఉపాధి హామీ పనులలో కూలీలకు టెంట్ నీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్అసిస్టెంట్ శశిరేఖ, డిఆర్పి చందన, గ్రామ కార్యదర్శిరాము, డిబిఎఫ్ జిల్లా నాయకులు సంజీవ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బోడపట్ల స్వామి, ఉపాధ్యక్షులు సుంచు స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం

రామాయపేట మేజర్ న్యూస్ : క్షేత్రస్థాయిలోని రైతులకు నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమమే ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి ఇద్దరు రైతులకు వరి ఒక రైతుకు పెసర ఫౌండేషన్ విత్తనాలను ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రామాయంపేట రైతు వేదికలో అందజేయడం జరిగిందని ఇన్చార్జ్ సహాయ సంచాలకు రాజ్ నారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



క్షేత్రస్థాయిలో రైతులు నాణ్యమైన విత్తనం తయారు చేసుకునే విధంగా విత్తన దశ నుండి పంట కోత వరకు వివిధ సమయాల్లో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతుల ద్వారా విత్తనాలను పండించి గ్రామస్థాయిలో వచ్చే సీజన్లో విత్తనాలను అందించడానికి ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు

ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ సుమాలిని మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిరంతరం

## - ఇంచార్జ్ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ



రైతులకు అధిక దిగుబడిన ఇస్తూ చీడపీడల సమస్యలను అధిగమిస్తూ రైతు ఆదాయం పెంచే విధంగా పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని స్థానిక వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సంయుక్త పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సీజన్ మొత్తం ఈ విత్తనాలు వేసినటువంటి రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ అధిక దిగుబడును సాధించడానికి వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ఈరోజు జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ పంటలలో వాతావరణ ఆధారిత సూచనలను మరియు సాంకేతిక అంశాలపై వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చేత రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా వివిధ పంటల్లో ఈ వానాకాలం సీజన్లో తీసుకోవాల్సిన చీడపీడల యజమాన్యం ఎరువుల యజమాన్యం కలుపు నివారణ పద్ధతుల గూర్చి అవగాహన కార్యక్రమం తో పాటుగా రైతులకు కలిగిన సాగుకు సంబంధించిన సలహాలను సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు రైతులు రమేష్ రెడ్డి శంకరయ్య సాగర్ ప్రకాష్ తో పాటు రైతులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో సంగ్రామ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రా ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజానీకానికి మరియు నిజాంపేట్ మండల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో సంగ్రామ్ అలాగే హౌసింగ్ ఏఈ మొదలుకుంట తండా రామచందర్ తాండ లలో పర్యటించి



తాండ పంచాయతీ సెక్రెటరీ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు



పోసి బేస్మెంట్ లెవల్ అయిన ఇండ్లను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగజ్యోతి నాయకులు రాధా కిషన్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం నాయకులు మండల కార్యాలయ సిబ్బంది హెడ్ క్వార్టర్ పంచాయతీ సెక్రెటరీ అధికారులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని కాసీంపూర్ తండా కు చెందిన ధరావత్ నాన్య, మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంతా రెడ్డి తిరుపతిరెడ్డి, మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన సన్నిహితుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి నారా గౌడ్,ధరావత్ రామచందర్,నర్సింలు,ధరావత్ విట్టల్,కనకరాజు, లింగం,మోతి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం ప్రారంభించామని ఇందులో భూ సమస్యలు ఉన్న రైతులు వారి ఆర్జీలను పెట్టుకోవాలని అట్టి సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం నేటి నుండి మొదలుకొని 12 తారీకు వరకు మండలంలోని గ్రామాలలో విడుతలవారీగా రెవెన్యూ సదస్సును కొనసాగిస్తామన్నారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, ఆపరేటర్ రాజు, రెవిన్యూ సిబ్బంది కళ్యాణ్, శివ, సర్వేర్ ప్రశాంత్, సత్యనారాయణ,నవీన్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం స్కీం నుండి 12 లక్షల లోన్ మంజూరు

## : రామయంపేట్ సహకార సంఘం చైర్మన్ బాదే చంద్రం



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో అక్కన్నపేట గ్రామానికి చెందిన బక్కన్నగారి యాదగిరి అనే రైతుకు రైతు నేస్తం స్కీమ్ క్రింద 12 లక్షల రూపాయలు లోన్ మంజూరు అయినా చెక్కును రామాయంపేట సహకార సంఘం చైర్మన్ బాదే చంద్రం అందచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూమి డెవలప్ చేసుకోవడానికి ఈ స్కీమ్ ద్వారా లోన్స్ ఇస్తున్నామని మరియు షీప్. డైరీ. ట్రాక్టర్. తదితర దీర్ఘాకాళిక లోన్స్ సంఘం నుండి ఇస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని అయన అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ పరుపాటి సుధాకర్ రెడ్డి కొండల్ రెడ్డి సీఈఓ నరసింహులు తోపాటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు





రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతీయ రాష్ట్ర సమితి విద్యార్థి భాగం సర్కిల్ అధ్యక్షుడు క్రాంతి ఆధ్వర్యంలో నిరుపేదలకి సుమారు 100 మందికి భోజనం ఏర్పాటుమాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని రామచంద్రాపురం పట్టణం మెయిన్ రోడ్డు నందు కేక్ కటింగ్ చేసి విద్యార్థి నాయకుల నడుమ ఘనంగా జరిగింది అదేవిధంగా వందమంది సభ్యులకు భోజనం బాక్సులు పంచడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, బి ఆర్ఎస్ లీగల్ సేల్ సభ్యులు అక్కి భాస్కర్ గౌడ్ మరియు విద్యార్థి విభాగం నాయకులు ఆంజనేయులు విష్ణుగుప్త ,షాబు ,కొండల్ ,నిఖిల్, అఖిల్ ,వెంకటేష్ ,నవీన్ ,రాజు, సాయి, మోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదమని తెలిసి పట్టించుకోని విద్యుత్ అధికారులు





రామాయంపేట మేజర్ న్యూస్ద: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 11కేవీ విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. ప్రమాదం ఏ విధంగా సంభవిస్తుందో అని తెలియని పరిస్థితిలో రైతులు అయోమయానికి గురవుతున్నారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని కరెంటు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపనా పోలేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరలు చూపి వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలనిరైతుల కోరుతున్నారు.

# రంగధాంపల్లి చౌరస్తాలో చెక్పోస్ట్లను తనిఖీ : పోలీస్ కమిషనర్ అనురాధ

◆ సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలి ◆ రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలి ◆ ఆకస్మిక తనిఖీ లు నిర్వహించబడతాయి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ కమీషనర్ అనురాధ మంగళ వారం రోజున తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశు సంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.

ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తామన్నారు.

**జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వివరాలు** : రంగదాంపల్లి ఎక్స్ రోడ్ , సిద్దిపేట రూరల్ పిఎస్ చౌరస్తా , అనంతసాగర్ ,అక్బర్ పేట ఎక్స్ రోడ్ ,అనభేరి చెక్పోస్ట్ హుస్నాబాద్ ,గుర్జకుంట క్రాస్ రోడ్ ,వంటిమామిడి చౌరస్తాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాహన సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని భాణపూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు, ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన దరిద్రం ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు రాష్టంలో ప్రతి ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే



లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ రాజు పాటిల్ రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి కిషన్ నాయక్, సర్దార్ నాయక్ రాములు, ఆల్కరీ దుర్గయ్య, సత్యగమ విఠల్ దత్తు, అడివప్ప, ఆల్కరీ శ్రీనివాస్, మరియు భాణపూర్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలు



మునిపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం నాడు ఆస్ట్రేలియాలో సిడ్నీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మాజీ జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని తెలంగాణ ప్రాంత వాసులతో కలిసి కేక్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల పక్షాన అధికార పక్షాన్ని నిలదీస్తూ ప్రజల గొంతుకై ప్రజల కోసం పోరాడుతున్న హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇకమీదట కూడా ప్రజా సమస్యలపై నిలదీస్తూ రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ప్రజల ఆకాంక్షను నెరవేర్చవలసిన బాధ్యత హరీష్ రావుపై ఉన్నదన్నారు. ప్రజల సహకారంతో అది కచ్చితంగా నెరవేరుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పైతర సాయి కళ్యాణ్, వారి మిత్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు



గజ్వేల్,మేజర్ న్యూస్ : గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పల్లెపాడు గ్రామానికి చెందిన గూడూరి రమేష్ పద్మ దంపతులు అనారోగ్యంతో మృతి మృతి చెందారు. సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి. ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి . గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ లు అబాధ్యత కుటుంబానికి 56,000 చేయూతనిచ్చి అదు కోవడం జరిగింది. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా బాధ్యత కుటుంబాన్నికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

# రూ. 10.11 కోట్ల గంజాయి, డ్రగ్స్ దాహనం

## - 27 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ కాల్చివేత



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి జి ల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో 27 కేసుల్లో పట్టుబ డిన గంజాయి, ఆల్ఫోజోలం, డైజో ఫామ్ ,లాంటి మత్తు పదార్థాలను మంగళవారం కల్చివేశారు. మెదక్ డిప్యూటి కమిషనర్ జె. హరి కిషన్ డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు సంగారెడ్డి జి ల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో పట్టుబ డిన మత్తు పదార్థాలను మెడికేర్ వెస్టేజ్ మేనేజ్‌మెంట్ ఇస్నాపూర్ ప్రాంతంలో కాల్చి వేశారు. పటాన్ చెరు స్టేషన్‌లో 10 కేసులు, సంగారెడ్డి స్టేషన్‌లో 7 కేసులు, నాయయణ ఖేడ్ లో 3, ఆదోల్‌లో నాలుగు కేసుల్లో పట్టుబ డిన డ్రగ్స్, గంజాయిని సంగారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందర్ అధ్వర్యంలో దాహనం చేశారు. 209.162 కేజీల గంజాయి, 7 గ్రాముల డైజోఫామ్ , 0.496 కేజీల ఆల్ఫోజోలం 0.468 కేజీల పప్పి స్ట్రా, 3 ఎంఎంసీ 90.23 కేజీలను దాహనం చేశారు. దహనం చేసిన డ్రగ్స్ విలువ రూ. 10.11 కోట్లుగా ఉంటుందని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందార్ తెలిపారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## : జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండల మండల కేంద్రం తో పాటు గ్రామాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకో వాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సూచించారు. దూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా మిస్సింగ్ సర్వే నంబర్లు సాదాబైనామాలు పిఓటి ఎక్స్టెండ్ కరెక్షన్ వంటి సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుంటుంది అన్నారు. గ్రామస్తుల నుంచి వచ్చిన 41 దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింహాచలం మధుసూదన్, డిప్యూటీ తహసిల్దార్ పహీమ్, ఆర్ ఐ రవీందర్, రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందలి

## : వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై జడ్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై జిల్లా లో అమలవుతున్న వివిధ పతకాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా లో జీరో విద్యుత్ సరఫరా, సబ్సిడీ గ్యాస్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,సన్నబియ్యం,విత్తనాలు,ఎరువులు,వానాకాలంలో ముందస్తు చర్యలు,నూతన రోడ్ల నిర్మాణాలు,గ్రామాల మధ్య రోడ్ల విస్తరణ,రోడ్ల అనుసంధానం, నూతన భవన నిర్మాణాలు,ఆరోగ్య కేంద్రాల్లో మందుల స్టాక్ వివరాలు, ధాన్యం కొనుగోళు, ఇతర అంశాల పై అధికారులను వివరాలు అడిగారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జీరో విద్యుత్ సరఫరా, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అర్హులను ఇంకా గుర్తించి అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇసుక కొరత లేదన్నారు. ఇంకా ఎవరైనా బేస్మెంట్ పూర్తి చేసిన వారికి చెక్కులు అందించక పోతే చెక్కులు త్వరగా అందించాలన్నారు.అర్హత గల పేదలందరికీ రేషన్ కార్డులు అందించి వారికి సన్నబియ్యం పతకం తో లబ్ది చేకూర్చాలననారు.జిల్లా లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు , అందుబాటులో ఉన్నాయన్నారు. వానాకాలం లో రైతాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలు ఆర్థికం గా బలోపేతం కావాలంటే రోడ్స్ ముఖ్యం అన్నారు.రోడ్స్ అనుసంధానం చేస్తే విద్య ఉపాధి మార్గాలు పెరుగుతాయన్నారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మందులు పూర్తి స్థాయిలో నిల్వ ఉండాలన్నారు.అధికారుల సమన్వయంతో జిల్లా ను మరింత అభివృద్ధి వైపు నడపాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు చంద్రశేఖర్, మాధురి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ సిద్దిపేట పట్టణం స్వచ్ఛంద బంద్ సందర్భంగా మంగళ వారం రోజున శ్రీనివాస్ నగర్, సాజిత్ పుర, అంబేద్కర్ నగర్, సంజీవయ్య నగర్, కరీంనగర్ రోడ్డు, నర్సాపూర్ చౌరస్తా, మెదక్ రోడ్డు, ఇక్బాల్ మీనార్, తదితర ప్రాంతాలను పోలీస్ కమీషనర్ అనురాధ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం స్వచ్ఛంద బంద్ జరుగుతున్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్తు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ కూడా చేతిలోకి తీసుకోవద్దని ఏదైనా సమస్య ఉంటే నేరుగా సంబంధిత పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు. సంబంధిత పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని ఏది నిజం ఏది అబద్ధం ముందుగా తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులోని రైతు వేదికలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చి రైతులకు అందించాలని ఉద్దేశంలో భాగంగా మంగళవారం రైతులకు విత్తనాలను అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలను స్పేయర్లను స్పింకర్లాను, రోటోవేటర్లను, సబ్సిడీ ద్వార అందిస్తామని అన్నారు రైతులు విత్తనాలను పొలాలలో వేయడానికి తొందరా పడొద్దని వర్షాలు మంచిగా కురిసిన తర్వాత భూమి మంచిగా తడిసిన తరువాత విత్తనాలను పొలాలలో వేయాలని వారు అన్నారు గతం 10 సంవత్సరాలుగా రైతులకు సబ్సిడీ లేదు



వ్యవసాయ పనిముట్లూ ఇవ్వలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ ఏడి నూతన్ కుమార్, మండల ఏవో గ్రామాల ఏఈఓ లు, వ్యవసాయ సైంటిస్టు లు, నాయకులు రమేష్ చౌహాన్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నెహ్రూ నాయక్ సర్దార్ నాయక్, కిషన్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు సాయిలు శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



సంగారెడ్డి,మేజర్ న్యూస్ : సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కేక్ కటింగ్, అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. రోగులకు, వారి బంధువులకు ఈ సేవలు అందించబడ్డాయి. ఫౌండేషన్ ప్రతినిధి పట్నం మాణిక్యం మాట్లాడుతూ – "రాబోయే రోజుల్లో హరీష్ రావు టీఆర్ఎస్ పార్టీలో కీలక స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నాం. ఆయురారోగ్యాలతో ప్రజాసేవను కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు పట్నం రవితేజతో పాటు పిఎంకె యువసేన సభ్యులు, టీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగింది.

# తూప్రాన్ డివిజన్ లో ప్రజల వద్దకే రెవెన్యూ సదస్సులు

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్.డి.ఓ జయ చంద్రారెడ్డి




తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని మంగళవారం తూప్రాన్ ఆర్డీవో డివిజన్ పరిధిలోని మండలాలలో రెవెన్యూ సాధించలను పరిశీలించారు, ఆర్డీవో భూభారతి చట్టం అమలుకు వీలుగా, ప్రజల భూసమస్యల పరిష్కారానికి అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయి, ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి మనోహరాబాద్ మండలం ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, లోని పొతారం గ్రామము మరియు వెల్దుర్తి మండలం లోని పెద్దపూర్ గ్రామం లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి వారి భూ సమస్యలు తెలుసుకొని , సమస్య పరిష్కారం జరిగేలా చూస్తామని తెలిపారు. అలాగే వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించి ప్రజలు మరియు రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేస్తామని ఆర్.డి. ఓ జయ చంద్రారెడ్డి తెలిపారు. అన్ని తూప్రాన్ మండలం ఎమ్మార్వో శ్రీనివాస్, మల్కాపూర్ లో, కోనాయిపల్లి 116 రెండు గ్రామాల్లో కలిసి దరఖాస్తులు వచ్చినట్లు ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు,సమస్యలను రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుంది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం తో ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని సిద్దిపేట ఆర్డీవో సదానందం అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి జూన్ 20 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేసిన పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమ నాయకుడు పోరాటాల వీరుడ రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల బాగు కోసం రాత్రింబగళ్ళు కష్టపడే శ్రామికుడ ప్రతి ఇంటికి పెద్ద కొడుకై వాళ్ళ కష్టాల్లో పాలు పంచుకునే నాయకుడా జనం గుండెల్లో జనహృదయ నేతగా పేరు పొందిన మన ప్రియతమ నేత మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ పటాన్చెరు డివిజన్ లోని ఏరియా ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు,పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ .అంతకుముందు వారు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల తో కలిసి కేక్ కట్ చేయించి ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్,శ్రీధర్ చారి,తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు పృథ్వీరాజ్,మాణిక్ యాదవ్,,నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనం రైతులకు అధిగ దిగుబడి




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం అని వ్యవసాయ విశ్వావిద్యాలయం శస్త్రవేత్త డాక్టర్ చిరంజీవి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగళవారం రైతు వేదికలో రైతులకు విత్తనాల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి విశ్వావిద్యాలయం శస్త్రవేత్త డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం వాడటం వలన అధిక దిగుబడి సాధించటానికి ఒక మార్గం కాబట్టి రైతు సోదరులు నాణ్యమైన విత్తనం, మేలైన యాజమాన్య పద్ధతులు వాడి అధిక దిగుబడి సాదించాలి అని సూచించారు. వరిలో నూతన రకం WGG-44, పెసరలో నూతన రకం MGG -285 రకం ను రైతులకు విత్తనాలు అందించారు.ఈకార్యక్రమంలో మండల వ్యసాయాధికారి గోవింద రాజు,ఏఈఓ శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో...
## జిల్లా ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం
## - అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆస్పత్రి సిబ్బందికి గజ్వేల్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలపై సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రులలో అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగితే ఆసుపత్రిలో ఉన్న ఫైర్ సేఫ్టీ ద్వారా పలు విధాలుగా ప్రమాదకటనను కొద్ది మేరకు తగ్గించుకునే అవకాశాలు ఉంటాయని అంతేకాకుండా మహిళలు ఇంట్లో వాడే గ్యాస్ లీకేజీ పై కూడా అవగాహన కల్పించారు. రద్దీ ప్రాంతాలలో ఎప్పుడైనా ప్రమాదాలు జరిగితే అగ్నిమాపక శాఖ అధికారులు క్షతగాత్రులను చేసే చికిత్సలపై కూడా అవగాహన కల్పించారు. పెట్రోల్, డీజిల్ ద్వారా ప్రమాదాలు జరిగితే వాటిపైన నీటితో చల్లార్చకుండా ఇసుకను వాడి చల్లార్చాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ స్వరూప, సువర్ణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల భూముల సమస్యల పరిష్కారానికి
### భూభారతి చట్టం.. పేట తాసిల్దార్ శ్రీనివాస్..




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : గ్రామాలలో రైతుల భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని పెద్ద శంకరంపేట తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పలు రైతులు తమ సమస్యలపై తాసిల్దార్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.. భూభారతి చట్టంతో గ్రామాలలో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.. ఈ సందర్భంగా గ్రామంలో పలు రైతులు తమకు సంబంధించిన భూముల సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రమేష్ ప్రసన్న తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజ్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
### - కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం




గజ్వేల్, మేజర్ న్యూస్ : 11వ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యందు ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా జరిగిన ప్రజా ఉద్యమం ద్వారా రాష్ట్ర ఏర్పాటు కల నెరవేరింది. ఈ కల సాకారం కోసం ప్రజలందరూ భాగస్వాములై ఉద్యమించారు. అనేకమంది విద్యార్థులు, యువత ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధనకై అమరులయ్యారు. వారి ప్రాణత్యాగాలకు, బలి దానాలకు ప్రతీకగా స్వరాష్ట్రం సిద్ధించిందని, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, ముఖ్యంగా విద్యారంగంలో యువతను తీర్చిదిద్ది, యువతకు బంగారు భవిష్యత్తును అందించడానికి కృషి చేయాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ కమలా క్రిస్టియాన, డాక్టర్ జె. ఉమారాణి, అధ్యాపక, అధ్యాపకేతరబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




**పర్యావరణ పరిరక్షణ కోసం ఎర్త్ బాక్స్ కొలాబరేషన్** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, గజ్వేల్ ఐక్యుఏసి ఆధ్వర్యంలో ఎర్త్ బాక్స్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ **వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య గ్రీన్** సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం కళాశాల నుండి 610 కిలోల రీసైక్లబుల్ పేపర్ వేస్ట్ ను ఎర్త్ బాక్స్ సంస్థ కు అప్పగించబడింది. ఈ వ్యర్ధ పదార్థానికి ప్రతిగా ఎర్త్ బాక్స్ వెంచర్స్ నుండి పేపర్ బండిల్స్ కళాశాలకు అందించబడ్డాయి. ఈ ఎంఓయు ద్వారా కళాశాల పర్యావరణ పట్ల తమ బాధ్యతను చాటింది అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలిపారు. హరిత పద్ధతులను ప్రోత్సహించడంలో కళాశాల ఎప్పుడూ ముందే ఉంటుంది అని ఐక్యూఏసీ కోఆర్డినేట్ ఎం ఎం లక్ష్మీ అన్నారు. ఈ ఇనిషియేటివ్ కు సహకరించిన అధ్యాపక మరియు అధ్యపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు భూమి రక్షణ భూ భారతిలో భాగస్వామ్యం
### - భూ భారతికి మంచి స్పందన - అప్లికేషన్స్ అందజేస్తున్న రైతులు




అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండల పరిధిలోని వడక్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన భూభారతి సదస్సును రైతులు సద్వినియోగం చేసుకున్నారు.అమీన్ పూర్ తహసిల్దార్ మాట్లాడుతూ... భూభారతి సదస్సుకు రైతుల నుంచి మంచి స్పందన లభించింది,అని ఆయన తెలిపారు. వడక్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సుకు హాజరైన రైతులు, 6 మంది రైతులు అప్లికేషన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతు ప్రాణం భూమే... కాపాడాల్సిన సమయం ఇదే..

**- అన్నదాతకు అన్యాయం వద్దు.. పాలనలో న్యాయం కోరుతూ - కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన భూ బాధితులు**

గుమ్మడిదల మేజర్ న్యూస్: గుమ్మడిదల మండల పరిధిలోని సర్వే నంబర్ 109 లో 157 ఎకరాలు ఉన్న అసైన్ భూముల్లో ప్రభుత్వం ఐటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కేటాయించడంతో రైతులు తమ జీవనాధారం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు,గుమ్మడిదల మండల రైతులు, మంగళవారం బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులంతా కలిసి చలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు..



గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... భూ బాధితులకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం కొనసాగిస్తాం అని ఆయన అన్నారు.. చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరిన రైతులు, 157 ఎకరాలు ఉన్న అసైన్డ్



భూముల్లో ఐటీ ఇండస్ట్రియల్ పార్కు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నది కాబట్టి రైతులకు అందే నష్టపరిహారం స గౌరవంగా అందించాలని ఆయన వేడుకున్నారు..

అలాగే గుమ్మడిదల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల కొరకు 50 ఎకరాల స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని ఆయన వేడుకున్నారు.. సమస్యలు విన్న కలెక్టర్ తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్ ,చంద్రారెడ్డి , రైతులు నారాయణ యాదవ్, మోహన్ ,మల్లేష్, బీరప్ప, బాషయ్య ,రవీందర్, కిషన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# తూప్రాన్ లో అంగరంగ వైభవంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

## - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక సుభాష్ చంద్రబోస్ ఆవరణంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా వైభవంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు, ముందుగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు , పుట్టినరోజు సందర్భంగా నర్సాపూర్ చౌరస్తాలో శివాజీ విగ్రహం వద్ద కట్ చేసి సుభాష్ చంద్రబోస్ ఆవరణంలో కేకును నాయకులు ఒకరికొకరు సీట్లు పంచుకున్నారు సందర్భంగా తెలంగాణ ప్రజల ఆరాధ్య నాయకుడు శ్రీ తన్నీరు హరీష్ రావు సందర్భంగా అన్న దాన భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ రాణి సత్య నారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి, బి. ఆర్. ఎస్ నాయకులు సలాక రాజేశ్వర్ శర్మ, కిష్టా రెడ్డి, సత్య లింగం, తలారి మల్లేష్, వెంకట్ గౌడ్, ఎర్రుపల లక్ష్మణ్ బి. ఆర్. ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్మరి శ్రీధర్, మామిండ్ల అనిల్, ప్రవీణ్ రెడ్డి, బాలరాజు, లంబ



రాజు యాదవ్,వెంకట్, ఎస్.కె సత్తార్, నాగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, మున్సిపల్ ఉమ్మడి మండలాల నాయకులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జహీరాబాద్ డిఎస్పి సైదా



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి : జహీరాబాద్ డిఎస్పీ సైదా మండల కేంద్రమైన రాయికోడ్ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం నాడు జహీరాబాద్ డిఎస్పీ సైదా తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జరగబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా అన్నదమ్ముల్లా వలె జరుపుకోవాలని ముస్లిం సోదరులకు కోరారు.పోలీసు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు.మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు నిరంతరం కృషి చేయాలని ఎస్సై నారాయణను ఆదేశించారు.సోషల్ మీడియాలో గొడవలకు దారి తీసే ఏ విషయం పోస్ట్ చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మండలంలోని శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలను కోరారు.

# వక్ర రూపంలో వాస్తవ్య... బౌల్ అంతస్తుల జీవనశైలి

**- ఇటు భవనం అటు చట్టం ఉల్లంఘున - కిష్టారెడ్డిపేటలో నిర్మాణాల మాయాజాలం- నియమాల్ని బే ఖతర్ చేసిన బిల్డర్లు**

**- అనుమతులు లేకుండానే అంతస్తులపై అంతస్తులు**

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామ రహదారిపై అక్రమ నిర్మాణం, అనుమతులు నీళ్లు, అంతస్తులు ఫుల్, అన్ని అక్రమం అని తెలిసి కూడా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు బిల్డర్లు..

అడిగే నాథుడేడి అని వంకర బుద్ధి తో నిర్మాణం జరుపుతున్నా గాని అధికారులు మాత్రం పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉంది, అని గ్రామ-స్తులు ముక్కున వేలేసుకుంటున్నారు..

మున్సిపల్ అధికారులకు స్థానికులు పలుమార్లు, ఫిర్యాదు చేసిన, నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారే, తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

స్థానికుల వివరణ కోరగా... టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న చైన్ మెన్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు,చేసిన నిమ్మకు నీరెత్తినట్లు, వ్యవరిస్తుండు కాబట్టి తక్షణమే మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై కొరడా రులిపించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు..



# రైతులకు విత్తనాలు పంపిణీ..



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని రైతు వేదికలో మంగళవారం రాజేంద్రనగర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త చైతన్య.. మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ చేతుల మీదుగా రైతులకు విత్తనాలను అందజేశారు.. మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామాలు ముగ్గురు రైతులు చొప్పున ఎంపిక చేసి వారికి విత్తనాలను అందజేసినట్లు తెలిపారు.. రైతులు తమ చేను పొలాలలో విత్తనాలను వేసుకోవాలని ప్రతినెల శాస్త్రవేత్త మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత్ అఖిల్ రైతులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కూల్చివేత

## : మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని 3 వార్డులో1 పెంకటిల్లు ఇల్లు 2 వార్డులో1 పెంకటిల్లు ఇల్లు శిథిలావస్థలో ఉన్న ఇల్లు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం మూడో వార్డు, రెండో వార్డులో, శిథిలావస్థలో ఉన్న పెంకటిన్లు మున్సిపల్ అధికారులు జెసిబి సాయంతో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి మంగళవారం పెంకటిన్లను కూల్చినట్లు ఆయన తెలిపారు, అలాగే కొన్ని వార్డులలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లకు నోటీసులు పంపిణీ చేసినట్లు వారు ఇంట్లో నుండి సామాను తీసిన తర్వాత మిగతా వార్డులో జెసిబి సాయంతో కూల్చివేత చేస్తామని ఆయన పేర్కొన్నారు, అలాగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వందరోజుల ప్రణాళిక భాగంగా తూప్రాన్ పట్టణంలోని మురికి కాల్వలను శుభ్రపరచినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టౌన్ ప్లాన్ దుర్గయ్య, మున్సిపల్ శానిటేషన్ మధు , భాస్కర్.వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు,

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

## : రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



మునిపల్లి మేజర్ న్యూస్: పరిష్కారాని కోసం పల్లె పల్లెలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని అల్లాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో కాంగ్రెస్ నాయకులు , అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.తహసిల్దార్ గంగాభవాని మాట్లాడుతూ ఈ సదస్సులు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం రెవెన్యూ సదస్సులలో పాల్గొని భూ సంబందిత సమస్యలకు ఆర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, అల్లాపూర్ గ్రామ అధ్యక్షుడు శంకరయ్య, యువ నాయకులు రేగోటి నరేష్ కుమార్, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు.

# సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో సర్వే నిర్వహించాలి

## ◆ వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలి : మెదక్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు వైద్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు మంగళవారం చిన్న శంకరంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శాఖ సిబ్బంది ఆశా వర్కర్లతో సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో జ్వరం ఇతర వ్యాధులు గురించి సర్వే నిర్వహించాలని సూచించారు గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు పిల్లలకు గర్భవతులకు అవసరమైన టీకాలను ఇప్పించాలన్నారు ఆశా వర్కర్లు -ఏ ఎన్ ఎం లు ప్రజలను అప్రమత్తం చేస్తూ సీజనల్ వ్యాధులు నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు వైద్య సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ లో భూమి కోల్పోతున్నామని మనస్థాపంతో గుండెపోటుతో దివ్యాంగుడి మృతి

### -తండ్రి హఠాన్మరణంతోఅనాథలుగా మారిన ఇద్దరు కూతుర్లు - బిక్షపతి కుటుంబం కు న్యాయం చేయాలని గ్రామస్తులు రాస్తారో క్



మర్కుక్ మేజర్ న్యూస్ : అనాధాలుగా మారిన పిల్లల్ని ప్రభుత్వం ఆదుకోవాలని నరసన్నపేట గ్రామంలో గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. ట్రిపుల్ ఆర్ లో భూమి కోల్పోతున్న అని మనోవేదనతో దివ్యాంగుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన మర్కుక్ మండలం లోని నర్సన్నపేట గ్రామం లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మ-ర్కుక్ మండలం నరసన్నపేట గ్రామానికి చెందిన ఎంబారి బిక్షపతి (42) గ్రామ పరిధిలో తనకున్న 30 గుంటల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బిక్షపతికి నాలుగు రోజుల కిందట అధికారులు భూసేకరణకు సంబంధించి నోటీసును అందించారు. బహిరంగ మార్కెట్లో ఎకరం భూమి రూ. కోటి ధర పలుకుతుంటే ప్రభుత్వం పరిహారంగా కేవలం రూ. 8 లక్షలు మాత్రమే ఇస్తామని నోటీసులో పేర్కొనడంతో గత రెండురోజులుగా మనోవేదనతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుని భార్య అనసూయ 3 ఏండ్ల కిందట ఆత్మహత్య చేసుకోవడంతో ఇద్దరు పిల్లల్ని బిక్షపతి పోషించుకుంటున్నాడు. బిక్షపతి మృతితో కూతురులు నిత్య (10), రితిక (8) లు అనాథలయ్యారు. బిక్షపతి కూతుర్లకు బిక్షపతి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు బిక్షపతి మృతదేహాన్ని రోడ్డుపై పెట్టుకుని నరసన్నపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేశారు.

# భూ-భారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## : మెదక్ ఆర్ డి ఓ రమాదేవి



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : భూ సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ-భారతి చట్టం కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని అంబాజీపేట లో నిర్వహించిన భూ -భారతి గ్రామ రెవెన్యూ సదస్సును ఆమె సందర్శించి రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భూ సమస్యలు ఏవైనా ఉంటే అట్టి భూమికి సంబంధించిన పత్రాలను జత చేసి గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులను అందించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మన్నన్ నాయబ్ తహశీల్దార్ ప్రభు గిర్దావర్ రాజ్ కుమార్ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా మెతుకు లింగారెడ్డి ఎన్నిక



కోహెడ మేజర్ న్యూస్: తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నిక మండలంలోని తీగలకుం టపల్లి గ్రామంలో మంగళవారం రోజున పురుషుల పొదుపు సంఘం 21 వ వార్షిక మహాసభ సమావేశం నిర్వహించారు. సంఘం ఆర్థిక లావాదేవీలు గణకులు వినిపించగా సభ్యులు ఆమోదించారు.అనంతరం పాలకవర్గం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా మెతుకులింగారెడ్డి ఉపాధ్యక్షులు ఇట్టిరెడ్డి మహేశ్వర్ రెడ్డి సభ్యులుగా ఇట్టిరెడ్డిశ్రీనివాస్ రెడ్డి,ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి,అమర్ రెడ్డి,వట్టిపల్లి రవీందర్ రెడ్డి,వట్టిపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వట్టి పెల్లి రాజేందర్ రెడ్డి,మెట్టు సంజీవరెడ్డి,తడకల రాజగోపాల్ రెడ్డి,దయ్యాల మహేందర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి,ఘనకులు దయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం దుండగుడి రిమాండ్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మం డలం బొల్లారం పారిశ్రామిక వాడా లోని బీరప్ప బస్తిలో హెచ్డిఎఫ్సి ఏటీఎంలో చోరీకి పాల్పడ్డ దుండగుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు.సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... నిందితుడు మాలి గణేష్ మహారాష్ట్ర నుండి వలస వచ్చి బీరప్ప బస్తిలో నివాసం ఉంటున్నాడు. విలాసాలకు అలవాటు పడి గతంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. అదేవిధంగా మూడవ తేదీ తెల్లవారుజామున మూడు గంటల సమయంలో బీరప్ప బస్తిలోని హెచ్డిఎఫ్సి ఏటీఎంలో గడ్డపార స్క్రూ డ్రైవర్తో ఏటీఎం మిషన్ను ధ్వంసం చేసే క్రమంలో అలారం రావడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. ఏటీఎం సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

## గ్రామ గ్రామానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి నాణ్యమైన విత్తనాల పంపిణీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమంను తెలంగాణరాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిచే వీడియో కాన్ఫరెన్స్( ధృష్య శ్రావణ మాధ్యమం) ద్వారా ప్రారం భించారు. ఈయొక్క కార్యక్రమం ద్వారా పంపిణీ చేసిన విత్తనాల వివరాలు: పెసర్లు. కందులు. తదుపరి వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన పై విత్తన వివరాలు అనగా కంది,పెసర,వరి మరియు జొన్నల యొక్క యాజమాన్య పద్ధతుల గురించి కూలంకషంగా రైతులకు వివరించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో నల్లంపల్లి మరియు ఇందూర్ పి ఏ సి ఎస్ చైర్మన్లు నాగిషెట్టీ పాటిల్ మరియు హనుమంత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు ,వీరభద్ర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఏ ప్రభాకర్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు విత్తన పంపిణీ చేసిన రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ దుకాణా బహిరంగ వేలం పాటలో ఎలాంటి దరఖాస్తులు రాలేదని

### మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పురపాలక సంఘ మంగళవారం కార్యాలయంలో స్పెషల్ఆఫీసర్ ( అదనపుకలెక్టర్,ఎల్ బి) గ ఆదేశాల మేరకు పోచమ్మగుడి వద్ద గల గడువు ముగిసిన ఒక దుకాణమునకు( షాప్ నం.3) , లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహము వద్ద గల దుకాణములలో మొదటి అంతస్తులో గల 6 దుకాణము లకు, రెండు పడక గదుల దగ్గరలో గల దుకాణ సముదాయంలో 4 షాప్ లకి బహిరంగ వేలం నిర్ణయించనైనది. ఇట్టి వేళంనకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని వేళం వాయిదా వేయడమైనది. తదుపరి చర్యల నిమిత్తం ప్రత్యేక అధికారిక కి నివేదించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విత్తనం పంపిణీ



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదిక లో వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో అందించిన నాణ్యమైన విత్తనాల్ని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విశ్వవిద్యాలయం ఇచ్చిన విత్తనాలను పండించడంలో మెలకువలను రైతులకు వివరించినట్లు ఆయన తెలిపారు. నాణ్యమైన వరి పెసర విత్తనాలను రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులు విత్తనాలు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.